### సీఎం కేసీఆర్ అంటే చాలా అభిమానం...



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అంటే నాకు చాలా అభిమానం. చావు అంచుల్లోకి వెళ్లి సీఎం కేసీఆర్ రాష్ట్రం సాధించారు. రాష్ట్రం ఏర్పాడ్డక బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. రాష్ట్రం బాగుపడ్డది. బాగు పడ్డ తెలంగాణ రాష్ట్రం ఇట్లనే ఉండాలంటే మళ్లీ సారే రావాలి.. సీఎం సారే మూడోసారి ముఖ్యమంత్రి కావాలి. సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో గురించి జనాన్ని చైతన్యపరుస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పర్యటిస్తూ జన చైతన్య యాత్ర చేపట్టా. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలి అనేదే నా ఆకాంక్ష.

– ప్రకాశ్, జన చైతన్య యాత్ర చేస్తున్న ఉద్యమకారుడు



బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి బయ్యారం మండలం సంత్రాల్ పోడ్‌లో ప్రచారంలో పాల్గొన్న ప్రకాశ్

# సారే రావాలి..

- కేసీఆర్ సారే మళ్లీ సీఎం కావాలె..
- బీఆర్ఎస్ గెలుపు కోసం ఉద్యమకారుడి బైక్ యాత్ర
- ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా పర్యటించేలా రూట్ మ్యాప్
- భద్రాచలం, ఇల్లెందు, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాల్లో యాత్ర పూర్తి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన
- జన చైతన్య యాత్ర పేరుతో ప్రజల్లో చైతన్యం
- సీఎం కేసీఆర్ మూడో సారి సీఎం కావాలనేదే తపన

బయ్యారం, నవంబర్ 19: చావు నోట్లో తల పెట్టి.. సీఎం కేసీఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రం.. ఢిల్లీ గులాంల చేతికి పోవద్దు... అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఆగం కావద్దు...పాడి పంటలు పచ్చదనంతో విలసిల్లుతున్న తెలంగాణ రాష్ట్రం గిట్లనే ఉండాలే...రానున్న ఎన్నికల్లో కారే రావాలి.. సీఎం కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి కావాలే... అనే ఆకాంక్షతో ఓ ఉద్యమకారుడు బీఆర్ఎస్ అభిమాని.. ద్విచక్ర వాహనంపై గ్రామాల్లో గల్లీ గల్లీ తిరుగుతూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తున్నాడు.. అంతేకాదు బీఆర్ఎస్‌కు ఓటు వేయాల్సిన ఆవశ్యతను వివరిస్తూ జన చైతన్య యాత్ర పేరుతో జనాల్ని చైతన్యం చేస్తున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంకు చెందిన సీతారామ నగర్‌కు చెందిన తూతిక ప్రకాశ్ చిన్న సన్నకారు రైతు. మెదటి నుంచి బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ అంటే ఎంతో అభిమానం ఉండేది. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సైతం ప్రకాశ్ చురుగ్గా పాల్గొన్నాడు. అనంతరం స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత బీఆర్ఎస్ అధికారం రావడం, ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టటంతో సీఎం కేసీఆర్ పాలన పట్ల ఆకర్షితుడై ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం నిర్వహించేవాడు. ఈ క్రమంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మ జిల్లా లక్ష్యంగా నవంబర్ 1న భద్రాచలం నుంచి ద్విచక్ర వాహనంపై జన చైతన్య యాత్ర చేపట్టాడు. బీఆర్ఎస్ హామీ ఇచ్చిన పథకాల సమాచారం, సీఎం కేసీఆర్ చిత్రపటాలు ద్విచక్ర వాహనం చుట్టూ ఏర్పాటు చేసుకొని మైక్‌తో గ్రామాల్లో పర్యటిస్తూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తున్నాడు. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలనే ఆవశ్యకతను వివరిస్తున్నాడు. 18 రోజులుగా భద్రాచలం, కొత్తగూడెం, పినపాక, ఇల్లెందు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో పర్యటిస్తున్న ఆయన శుక్రవారం బయ్యారం చేరుకొని పలు గ్రామాల్లో ప్రచార యాత్ర చేపట్టాడు. రానున్న ఎన్నికల్లో కారే గెలవాలి,.. సీఎం కేసీఆరే ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ప్రజల్ని చైతన్య పరిచాడు.

### గతంలోనూ యాత్రలు...

ఉద్యమకారుడు, బీఆర్ఎస్ వీరాభిమానిగా గుర్తింపు పొందిన ప్రకాశ్ గతంలోనూ అనేక యాత్రలు చేసి ప్రత్యేకతను చాటుకున్నాడు. 2011 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని, రాష్ట్ర ఆకాంక్ష ఆవశ్యకతను వివరిస్తూ కొత్తగూడెం టూ హైదరాబాద్‌కు సైకిల్ యాత్ర చేశాడు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంతో సీఎం కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో ఆయన ఆరోగ్యంగా ఉండాలని కాంక్షిస్తూ అనేక దేవుళ్లను వేడుకున్నాడు. రాష్ట్రం సిద్ధించిన తర్వాత సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా జన రంజక సంక్షేమ పాలన సాగిస్తుండడంతో 2016 సంవత్సరంలో సంక్షేమాన్ని వివరిస్తూ రాష్ట్రంలోని అనేక గ్రామాలు పర్యటిస్తూ 800 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టి హైదరాబాద్‌కు చేరుకొని సంక్షేమ యాత్ర పూర్తి చేశాడు. తరచూ బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి సామాన్యులను ఇబ్బంది పెడుతుండడంతో వాటిని తగ్గించాలని కోరుతూ 2023 మార్చిలో 4,500 కిలోమీటర్ల బైక్ యాత్ర చేశాడు. తాజాగా బీఆర్ఎస్ గెలుపు కోసం బైక్ యాత్ర చేపట్టడంతో బీఆర్ఎస్ అభిమానిగా మరోమారు ప్రకాశ్ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.



బైక్‌పై జన చైతన్య యాత్ర చేస్తున్న ప్రకాశ్

## వరి కుప్ప దహనం



దహనం అవుతున్న వరి కుప్ప

గంగారం, నవంబర్ 19 : మండల కేంద్రంలోని కింది గుంపు ప్రాంతానికి చెందిన వజ్జ లక్ష్మయ్య చెందిన వరి కుప్పకు శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారు. ఆదివారం పొలం వద్దకు వెళ్లి చూడగా పూర్తిగా కాలిపోయిందని, ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికి అందివచ్చే సమయానికి ఖాళీ బూడిదయ్యిందని కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

## మేడారంలో భక్తుల సందడి

తాడ్వాయి, నవంబర్ 19 : వనదేవతలు మేడారం సమ్మక్క, సారలమ్మను భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. ఆదివారం సెలవు కావడంతో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ప్రైవేటు వాహనాల్లో భక్తులు వచ్చారు. మొదట జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. గద్దెలపై పసుపు, కుంకుమ, సారె, పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వంట చేసుకునివిందు భోజనాలు చేస్తూ ఉల్లాసంగా గడుపుతున్నారు.

### కాళేశ్వరంలో ..

కాళేశ్వరం: కాళేశ్వర ముక్తీశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ముందుగా భక్తులు గోదావరి తీరంలో పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేసి దీపాలు వదిలారు. అనంతరం ఆలయానికి వచ్చి స్వామి వారికి అభిషేకం చేశారు. లడ్డూ ప్రసాదం తీసుకొని వెనుదిరిగారు.



సమ్మక్క దేవతకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

# దివ్యాంగ ఓటర్లకు వీల్ చైర్లు

- సహాయం చేయడానికి వలంటీర్లు
- ఓటు వేయడానికి ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు
- అందరూ ఓటేసేలా చర్యలు

మహబూబాబాద్, నవంబర్19 (నమస్తే తెలంగాణ) : ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు. ఓటు అనే రెండు అక్షరాల పదం ప్రజాప్రతినిధుల ఎన్నికకు అమూల్యమైన సాధనం. 18 సంవత్సరాల నిండిన దేశ పౌరులందరికీ ఓటు హక్కు కల్పించారు. ఈ సారి రాష్ట్రంలో నిర్వహించే ఎన్నికల్లో తొలిసారిగా 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచే ఓటు వేసే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించింది. అయితే ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన ప్రక్రియ ముగియడంతో అధికారులు కేంద్రాలపై దృష్టి సారించారు. ఇందుకోసం అర్హులైన దివ్యాంగ ఓటర్లకు ఇంటి వద్ద ఓటు వేసే సదుపాయం పొందని వారు పోలింగ్ కేంద్రాలకు రావాల్సి ఉంటుంది. ర్యాంపుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారు. అందుకోసం పోలింగ్ కేంద్రాల వద్ద వారికి వీల్ చైర్స్ ఏర్పాట్లు చేయనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. దివ్యాంగులు వాహనం దిగిన తర్వాత వారి వద్దకు వీల్‌చైర్ తెస్తారు. అందులో దివ్యాంగులను కూర్చోబెట్టుకొని పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకెళ్తారు. దివ్యాంగులకు కేటాయించే పోలింగ్ కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఉండేలా ఎన్నికల అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఓటు వేసేందుకు కూడా ప్రత్యేక వరుసను ఏర్పాటు చేస్తున్నారు. అర్హులైన దివ్యాంగ ఓటర్లకు 12 డి ద్వారా ఇంటి వద్ద ఓటు వేసే సదుపాయం కల్పించారు. అయితే ఇందుకు సంబంధించిన తుది గడువు ముగిసింది. దీంతో ఇప్పటివరకు దరఖాస్తు చేయని 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేయాలంటే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇందుకోసం ఎన్నికల అధికారులు అందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటుతో పాటు దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయకారులుగా వలంటీర్లను ఏర్పాటు చేస్తున్నారు. అంధుల కోసం బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్‌తో పాటు ఈవీఎంతో గ్రౌండ్ ఫ్లోర్ లోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దివ్యాంగులంతా తప్పనిసరిగా ఓటు వేసేలా అత్యధిక శాతం ఓటింగ్ నమోదయ్యేందుకు ఎన్నికల అధికారులు కృషి చేస్తున్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

- గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థన
- పుట్ట మధూకర్, బడే నాగజ్యోతిని గెలిపించాలని వినతి

గంగారం, నవంబర్ 19 : ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటేసి గెలిపించాలని బీఆర్ఎస్ మండల నాయకులు ఓటర్లను కోరారు. ఆదివారం చింతగూడెం, జంగాలపల్లి, కాటినాగారం, కోమట్లగూడెం, నర్సుగూడెం, పెద్దెల్లాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ఇంటింటా ప్రచారం చేపట్టారు. ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, సూరయ్య, లక్ష్మయ్య, సతీశ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

### మహదేవపూర్‌లో..

మహదేవపూర్ : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. ఆదివారం ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. మ్యానిఫెస్టో ప్రతులను ప్రజలకు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, బీఆర్ఎస్ మహిళా డివిజన్ అధ్యక్షురాలు కేదారి గీత, కాళేశ్వర ఆలయ ధర్మకర్త కలికోట దేవేందర్, కాళేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు రామయ్య, మహిళా మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జక్కయ్య, పట్టణ అధ్యక్షుడు కే రాకేశ్, మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, సీనియర్ నాయకులు అన్కారీ ప్రభాకర్, తడకల రమేశ్, శ్రీహరి, తలారి గట్టయ్య, యూత్ పట్టణ అధ్యక్షుడు రేవెళ్లి రాజశేఖర్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గంగారం : నాగజ్యోతిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు